



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 12 సంచిక : 135 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | మంగళవారం 20 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :135 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | TUE 20 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 135 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :135 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఆ ఘటనలు చాలా వరకు మత ప్రమేయం లేనివే

**పెన్ పవర్ డెస్క్:**గత ఏడాది తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవే అని బంగ్లాదేశ్ పేర్కొంది. మతపరమైన ఉద్దేశాలు కారణం కాదని తెలిపింది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో మైనారి టీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలంటూ భారత్ ఒత్తిడి తీసుకొచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడింది .మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 ఘటనలు చోటుచేసుకున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్

- మిగతా 7లో...

## ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం.. ఇప్పుడు టైమొచ్చింది

- గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తమ సూచనలను డెన్మార్క్ పెడచెవిన పెట్టిందని విమర్శ
- ఇన్నాళ్లుగా వేచి చూశాం.. ఇక తమ నియంత్రణలోకి తీసుకుంటామని వ్యాఖ్య

- మిగతా 7లో...



## భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో.. ఒక్క ఏపీకే 25 శాతం

- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీకి స్విస్ పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రధానంగా చర్చ
- టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో భాగస్వామ్యానికి ఆహ్వానం
- విద్యా సంస్థల మధ్య సహకారంపైనా కీలక చర్చలు
- ఇండియా-జుఖీూా ఒప్పందంతో ఏపీకి ప్రయోజనమని లోకేశ్ ధీమా



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు బృందం స్విట్జర్లాండ్ కు తరలివెళ్లింది. ఈ క్రమంలో వారు స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో జ్యూరిచ్‌లో సమావేశమయ్యారు. దీనిపై లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ-స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించడంపై ఈ భేటీలో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైల్వే, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ వంటి కీలక రంగాల్లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ సందర్భంగా లోకేశ్ వివరించారు. పారిశ్రామిక రంగంతో పాటు విద్యా రంగంలోనూ సహకారంపై చర్చించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఫార్మా, వైద్య పరికరాలు, స్టార్టప్‌ల రంగాల్లో స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఏపీలోని విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు. దీని ద్వారా ఏపీకి చెందిన నిపుణులు, విద్యార్థులు, తెలుగు ప్రవాసులకు మరిన్ని అవకాశాలు

లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే కుదిరిన ఇండియా-జుఖీూా (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆవిష్కరణల పరంగా ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని మంత్రి లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఏపీకి స్విస్ పెట్టుబడులు రావడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పోరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు
- అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**"ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు."ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం

- మిగతా 7లో...



## ఆఫీస్‌లో రాసలీలలు..

### డీజీపీ ర్యాంకు అధికారి బాగోతం

- మహిళతో రాసలీలలు... తీవ్ర వివాదంలో కర్ణాటక డీసీఆర్ఈ డీజీపీ రామచంద్రరావు
- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు రాసలీలల వీడియోలు వైరల్
- ఆఫీసులోనే మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు
- అవి మార్ఫింగ్ వీడియోలని ఖండించిన డీజీపీ
- ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సీఎం సిద్ధరామయ్య
- గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ డీజీపీపై ఆరోపణలు

- మిగతా 7లో...

## కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం



**పెన్ పవర్ డెస్క్:**బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది.గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి

- మిగతా 7లో...

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్
- జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక
- గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



**పెన్ పవర్ డెస్క్:**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను

- మిగతా 7లో...

## వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్‌ను అరెస్ట్ చేస్తాం

- ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు
- తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత లక్ష్మీపార్వతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప,

- మిగతా 7లో...





## తొలిరోజే వందేభారత్ ట్రైన్‌లో చెత్త..

- ప్రతీ కోచ్ లో డస్ట్ బిన్ ఏర్పాటు.. అయినా సీటు దగ్గరే చెత్త పడేసిన ప్రయాణికులు
- వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఈ తప్పెవరిదంటూ ప్రశ్నించిన ఓ ప్రయాణికుడు
- సివిక్ సెన్స్ లేదంటూ తీవ్రంగా మండిపడుతున్న నెటిజన్లు

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పిస్తుంటే వాటిని సరిగ్గా వాడుకోలేకపోతున్నాం.. కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నాం.. అంటూ రైల్వే ప్రయాణికుడు ఒకరు సోషల్ మీడియాలో వాపోయాడు.

వివరాలు 7లో..

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వందేమాతరం 150 ఏళ్లు తీర భద్రతపై జాతీయ ఉద్యమం

**జనవరి 28 నుంచి ఫిబ్రవరి 22 వరకు 'సీఐఎస్ఎఫ్ వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్2026'**

**6,500 కిలోమీటర్ల ప్రయాణం 9 తీర రాష్ట్రాల కవరేజ్**




**విశాఖపట్నం, పెన్ పవర్ । జనవరి 19 :**వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించనున్న స్మారక కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో "సీఐఎస్ఎఫ్ వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్2026" ను ఈ నెల జనవరి 28 నుంచి ఫిబ్రవరి 22 వరకు నిర్వహించనున్నట్లు సౌత్ జోన్2 సీఐఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ డా. ఎం.జి. రాఘవేంద్ర కుమార్ తెలిపారు.

'సురక్షిత తీరం సంపన్న భారత్' థీమ్‌తో సైక్లోథాన్

సోమవారం హార్బర్ పార్క్ పోర్ట్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఐజీ మాట్లాడుతూ,

"సురక్షిత తీరం సంపన్న భారతదేశం" అనే థీమ్‌తో ఈ సైక్లోథాన్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. తూర్పు, పశ్చిమ తీరాల వెంబడి సుమారు 6,500 కిలోమీటర్లు ప్రయాణిస్తూ 9 తీరప్రాంత రాష్ట్రాలను కవర్ చేసేలా ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. దీన్ని ఒక నిరంతర వార్షిక జాతీయ ఉద్యమంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు.

తీరప్రాంత భద్రతపై ప్రజా అవగాహనే లక్ష్యం

ఈ సైక్లోథాన్ ద్వారా

తీరప్రాంత భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన

జాతీయ భద్రతలో పౌరుల భాగస్వామ్యం

జాతీయ ఐక్యత, సాంస్కృతిక అనుసంధానం

యువతలో ఫిట్‌నెస్, క్రమశిక్షణ వంటి అంశాలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమని డీఐజీ తెలిపారు.

భారత తీరప్రాంత ప్రాధాన్యతను వివరించిన డీఐజీ

భారతదేశ తీరప్రాంతం జాతీయ భద్రతతో పాటు ఆర్థిక వృద్ధికి కేంద్రబిందువని పేర్కొన్న డా. రాఘవేంద్ర కుమార్,

దేశ జనాభాలో 18 శాతం మంది తీరప్రాంత జిల్లాల్లో నివసిస్తున్నారని

దేశ వాణిజ్యంలో పరిమాణ పరంగా 95 శాతం, విలువ పరంగా 70 శాతం సముద్ర మార్గం ద్వారానే జరుగుతుందని

దేశంలో 3,300కు పైగా తీర గ్రామాలు, 12 ప్రధాన ఓడరేవులు, 200కు పైగా చిన్న ఓడరేవులు ఉన్నాయని తెలిపారు.

ఈ కీలకమైన జాతీయ ఆస్తిని కాపాడుకోవడంలో ప్రజల అవగాహన, భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు.

'తత్ ప్రహరీలు'గా ప్రజలను తీర్చిదిద్దడమే లక్ష్యం

కోస్టల్ సైక్లోథాన్ ముఖ్య లక్ష్యాలను వివరిస్తూ, తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు, యువతను "తత్ ప్రహరీలు"గా, అంటే తీర ప్రాంతానికి ముందు వరుస కాపలాదారులుగా మారుస్తూ భద్రతలో భాగస్వాముల్ని చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. సముద్ర భద్రత, అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో స్పందనపై ప్రజలను చైతన్యవంతులను చేయడం జరుగుతుందని చెప్పారు.

వందేమాతరం 150 ఏళ్లకు ఘన నివాళి

స్వాతంత్ర్య పోరాటానికి నివాళి అర్పిస్తూ, ప్రజాకేంద్రీకృత జాతీయ ఉద్యమంగా వందేమాతరం 150 సంవత్సరాలను గుర్తుచేసుకోవడం ఈ సైక్లోథాన్ ప్రధాన ఉద్దేశమన్నారు.

కోస్టల్ సైక్లోథాన్2025 ఘన విజయం

గతంలో నిర్వహించిన కోస్టల్ సైక్లోథాన్2025 సమాజ ఆధారిత అవగాహన కార్యక్రమంగా గొప్ప విజయాన్ని సాధించిందని డీఐజీ తెలిపారు.

25 రోజుల్లో 6,553 కి.మీ. సైకిల్ ప్రయాణం

25 లక్షలకు పైగా పౌరుల భాగస్వామ్యం

2.5 కోట్లకు పైగా డిజిటల్ రీచ్

1,100కిపైగా సైక్లిస్టులు, క్రీడాకారులు, సినీ ప్రముఖులు, ప్రజా నాయకుల పాల్గొనడం

ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం

ఈ సైక్లోథాన్‌ను అధిక ప్రభావం కలిగిన జాతీయ కమ్యూనికేషన్ వేదికగా నిలిపిందన్నారు.

బ్లూ ఎకానమీకి బలమైన మద్దతు

దేశ బ్లూ ఎకానమీకి అనుసంధానంగా మత్స్య సంపద, ఓడరేవులు, షిప్పింగ్, తీరప్రాంత పర్యాటకం, సముద్ర వనరుల ప్రాధాన్యతను ఈ సైక్లోథాన్ హైలైట్ చేస్తుందన్నారు. జాతీయ జీడీపీకి సుమారు 4 శాతం దోహదపడే బ్లూ ఎకానమీ, లక్షలాది మంది జీవనోపాధికి ఆధారమని తెలిపారు.

సురక్షితమైన తీరప్రాంతాలు ఆర్థిక శ్రేయస్సు మధ్య ఉన్న బలమైన సంబంధాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కోస్టల్ సైక్లోథాన్ ప్రధాన సందేశమని డీఐజీ స్పష్టం చేశారు.

# సంక్రాంతి తిరుగు ప్రయాణంలో అవస్థలు!



ఖాళీ లేని ఆర్టీసీ బస్సులు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 19:**సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులకు తీవ్ర అవస్థలు తెచ్చిపెడుతున్నాయి. ఉచిత బస్సు పథకం అమలుతో సాధారణ ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో బస్సుల్లో సీట్లు దొరకక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో సమయానుకూలంగా బస్సు సదుపాయం లేకపోవడంతో ఉన్న ఒకటి రెండు బస్సులపైనే ప్రయాణికులు ఆధారపడాల్సి వస్తోంది. సంక్రాంతి తిరుగు ప్రయాణంలో బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.సోమవారం సీలేరు నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉన్న ఐదు బస్సులు పూర్తిగా నిండిపోవడంతో ప్రయాణికులు నిరాశ చెందారు. ఉదయం 5 గంటలకు డొంకరాయిసీలేరు మీదుగా పాడేరు వెళ్లే బస్సు, ఉదయం 6 గంటలకు సీలేరు నుంచి విశాఖపట్నం వెళ్లే బస్సు, భద్రాచలంసీలేరు మీదుగా విశాఖపట్నం వెళ్లే ఉదయం 10 గంటల బస్సు, 11 గంటలకు సీలేరు నుంచి నర్సీపట్నం వెళ్లే బస్సులు ఖాళీ లేకుండా నిండిపోయాయి. అంతరాష్ట్ర రహదారి నుంచి వచ్చిన ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో మార్గమధ్యలో ఎక్కే అవకాశం లేకుండా పోయింది. సీలేరు నుంచి నర్సీపట్నం వెళ్లే బస్సులో 45 సీట్లు ఉండగా సుమారు 120 మంది ప్రయాణికులు ఆ బస్సు కోసం వేచి ఉన్నారు. బస్సు రాగానే ఒక్కసారిగా ప్రయాణికులు ఎగబడటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మితిమీరిన రద్దీ కారణంగా కొంతమంది ప్రయాణికులు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. పాఠశాలలు పునఃప్రారంభం కావడం, ఉద్యోగులకు విధుల్లో చేరాల్సిన పరిస్థితి ఉండటంతో ప్రయాణికుల ఇబ్బందులు మరింత పెరిగాయి. పండుగల సమయంలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.



# జీలుగు కళ్ళు విక్రయించిన సేవించిన ఉపేక్షించేది లేదు.

**కురుపాం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు.**



**గుమ్మలక్ష్మీపురం జనవరి 19 పెన్ పవర్.** మన్యంలో గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి గ్రామం గతంలో జరిగిన కల్తీ జీలుకల్లు సంఘటన దృశ్య ఉన్నత అధికారుల అప్రమత్తమై గిరిజన ప్రాంతాల్లో పూర్తిగా జిలుకలను నిషేధించాలనే నేపథ్యంతో సోమవారం నాడు కురుపాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు. మాట్లాడుతూ. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని దీనిలో భాగంగా జీయ్యమ వలస మండలం లో గల రావాడ మరియు నిడగల్లు కూడా గ్రామాల్లో జీలుగు కల్లు అమ్ముతున్న వారికి జిలుగు కళ్ళు సేవించడం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించి వారి వద్ద ఉన్న 30 లీటర్ల కల్లును ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అలాగే వానకాబడి గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో జీలుగు కళ్ళు శాంపిల్ గా సేకరించిన జీలుగు కళ్ళలో రసాయనిక పరీక్షలు రిపోర్టు నందు కల్లులో ఎటువంటి హానికర పదార్థాలు కలవలేదని మత్తు కలిగించే కెమికల్ అయినా క్లోరిన్ హైడ్రేట్ గాని డైజోఫామ్ మరియు ఆల్ఫాజోలం లేక లేవు అని పరీక్షల్లో వెల్లడైందని తెలిపారు మత్తు కలిగించే పదార్థాలు రవాణా అమ్మకం నిషేధమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈనాడులో కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనం ప్రారంభం

**బాధిత మహిళలకు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**





**అనకాపల్లి, పెన్ పవర్ ౹ జనవరి 19 :**మహిళలు, బాలికలు ఎదుర్కొనే హింస, వేధింపులు, వివక్ష వంటి సమస్యలకు తక్షణ సహాయం అందించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లిలో నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో ఆయన జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కొనే సమస్యలకు ఒకే చోట అన్ని సేవలు అందించే కేంద్రంగా సఖి వన్ స్టాప్ సెంటర్ పనిచేస్తోందన్నారు. తాజాగా ప్రారంభించిన ఈ వాహనం ద్వారా బాధితులకు మరింత వేగంగా చేరుకొని అవసరమైన కౌన్సిలింగ్, వైద్య సహాయం, పోలీసు సహాయం, న్యాయ సహాయం వంటి సేవలను సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. మహిళల భద్రతకు మరింత బలోపేతం బాధిత మహిళలు సహాయం కోరిన వెంటనే స్పందించేలా ఈ వాహనం ఉపయోగపడుతుందని, సమస్య తీవ్రతను బట్టి అవసరమైన విభాగాలతో సమన్వయం చేసుకొని సేవలు అందించేందుకు ఇది దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎస్. సూర్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మోహినుద్దీన్, సబ్ ఇన్?స్పెక్టర్ రాములమ్మ, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెందుర్తి జోన్ కు ప్రజా ఫిర్యాదుల వేదికకు 6 ఫిర్యాదులు




సత్వర పరిష్కారానికి జోనల్ కమిషనర్ శంకర్రావు ఆదేశాలు

**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 19 :**గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి జోన్ పరిధి, వేపగుంట జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రజల నుంచి మంచి స్పందనను పొందింది. ఈ వేదికకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 6 ఫిర్యాదులు ఈ సందర్భంగా నమోదు అయ్యాయి. ఈ ప్రజా ఫిర్యాదుల వేదికను ప్రజలకు మరింత చేరువగా పాలన అందించాలనే ఉద్దేశంతో నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రధానంగా రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధిదీపాలు, నీటి సరఫరా, ఆస్తి పన్ను సంబంధిత అంశాలపై ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన జోనల్ కమిషనర్ శంకర్రావు సంబంధిత శాఖల అధికారులతో ప్రతి ఫిర్యాదును వివరంగా సమీక్షించారు. ప్రజలు చేసిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువు లోపల పరిష్కరించాల్సిందేనని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదు పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ,

"ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత చాలా కీలకం. ప్రజలు నమ్మకంతో తమ సమస్యలను మాకు చెబుతున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అధికారుల బాధ్యత. చిన్న సమస్య అయినా సీరియస్‌గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే, ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి రావడంతో పరిష్కారం మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వేదికలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడంలో ఈ వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పాన్ షాపులపై జాయింట్ కలెక్టర్ మెరుపు దాడులు









★ ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయాలు..

★ ఇద్దరు వ్యాపారులపై కేసులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం । జనవరి 19 :**వినియోగదారులను మోసం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పాన్ షాపులపై సోమవారం రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు.

వినియోగదారుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలను జాయింట్ కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. తనిఖీల్లో భాగంగా పలు దుకాణాలను పరిశీలించిన అధికారులు, సిగరెట్ ప్యాకెట్లపై ముద్రించిన గరిష్ట చిల్లర ధర కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేస్తున్నట్లు గుర్తించారు.

క్లాసిక్ సిగరెట్ల విక్రయంలో నిబంధనల ఉల్లంఘన

తనిఖీల సందర్భంగా 'క్లాసిక్' సిగరెట్ ప్యాకెట్‌పై ముద్రించిన ధర రూ. 300 కాగా, ఒక దుకాణదారు రూ. 350కు, మరో దుకాణదారు రూ. 330కు విక్రయిస్తున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయాలు జరిపినందుకు ఇద్దరు వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

తనిఖీలు కొనసాగుతాయి

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వినియోగదారులను మభ్యపెట్టి అధిక ధరలకు వస్తువులు విక్రయించడం తీవ్ర నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా వ్యాప్తంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో లీగల్ మెట్రాలజీ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్, ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా నూతన జే సీ గా గొబ్బిళ్ల విద్యాధరి బాధ్యతలు స్వీకరణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 20 :**విశాఖపట్నం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన గొబ్బిళ్ల విద్యాధరి సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా పరిపాలనకు సంబంధించిన కీలక అంశాలపై అధికారులతో సంక్షిప్తంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యత ఇస్తూ పని చేస్తానని స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా భూ పరిపాలన, రెవెన్యూ సమస్యలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది జాయింట్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు తన అనుభవం, సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తానని గొబ్బిళ్ల విద్యాధరి ఈ సందర్భంగా భరోసా వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరిపోయిన యువ జీవితం

### బీబీఏ విద్యార్థి శశాంక్ మృతి



**విశాఖ తూర్పు, పెన్ పవర్ జనవరి 20** :తల్లిదండ్రుల ఆశలు, కళాశాల కలలు, భవిష్యత్ ఆశయాలుఉ అన్నీ ఒక్కసారిగా రోడ్డుపై ఆగిపోయాయి. ఓల్డ్ డైరీ ఫార్మ్ విశాఖ వ్యాలీ జంక్షన్ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఋషికొండ గాయత్రీ కళాశాలలో బీబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శశాంక్ (20) మృత్యువాత పడ్డాడు.

విశాఖ వ్యాలీ జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిని దాటేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, డైరీ ఫార్మ్ నుంచి ఎండాడ వైపు వెళ్తున్న గీతం కళాశాల విద్యార్థులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం శశాంక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన శశాంక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ ధర్మేంద్ర తెలిపారు.

ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న విద్యార్థులకు కూడా గాయాలు కాగా, వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శశాంక్ మృతి వార్త తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు, కళాశాల విద్యార్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. చదువులో మంచి ప్రతిభ చూపుతున్న శశాంక్ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుతాడనే ఆశతో ఉన్న తల్లిదండ్రుల కలలు ఈ ప్రమాదంతో ఛిన్నాభిన్నమయ్యాయి. ఘటన స్థలంలో విద్యార్థులు, స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

తరచూ ప్రమాదాలు జరుగుతున్న విశాఖ వ్యాలీ జంక్షన్ వద్ద రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని, పాదచారుల కోసం సురక్షిత మార్గాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఎలా ఒక కుటుంబాన్ని శాశ్వత విషాదంలోకి నెట్టేస్తుందో ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

## జిల్లా జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జనవరి 19 :**జిల్లా కారాగారంలోని ఖైదీలు తమ ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చి సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు సూచించారు. సోమవారం ఆయన జిల్లా జైలును ఆకస్మికంగా తనిఖీ చేసి ఖైదీలతో నేరుగా మాట్లాడారు.

ఈ సందర్భంగా ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ, న్యాయవాది లేని ఖైదీలకు న్యాయ సేవాధికార సంస్థ తరఫున ఉచిత న్యాయ సేవలు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. జైలులో ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

వంటశాల, ఆహార గదుల పరిశీలన

తనిఖీ అనంతరం జైలులోని వంటశాల, ఆహార పదార్థాల నిల్వ గదులను నిశితంగా పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, వైద్య సేవలపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు.

నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలి

కారాగారంలో ఖైదీలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలని జైలు అధికారులకు సూచించారు. ఖైదీల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగివేమన జయంతి సందర్భంగా ఘన నివాళి : నగర సీపీ శంఖబ్రత బాగ్చి

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 19** :దార్శనికుడు, ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన జయంతి సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ యోగివేమన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం నగర పోలీస్ కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డే ఓబన్న గారి చిత్రపటానికి పూలమాల వేసి యోగివేమనను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, తెలుగు సాహితీ చరిత్రతో పాటు సామాజిక చరిత్రలో యోగివేమన తనదైన ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు. సుమారు 350 సంవత్సరాల క్రితమే సమాజంలో నెలకొన్న మూఢాచారాలు, అసమానతలపై పోరాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప సంఘ సంస్కర్తగా యోగివేమన నిలిచారని అన్నారు."విశ్వదాభిరామ వినురవేమా" అంటూ వేమన చెప్పిన నీతి వాక్యాలు నేటికీ సమాజానికి మార్గదర్శకాలని, నైతిక విలువలు, మానవత్వం, సమానత్వాన్ని బోధించిన ఆయన సందేశాలు సర్వకాలికమని పేర్కొన్నారు. యోగివేమన ఆవిష్కరించిన నైతిక విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని, వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని యోగివేమనకు ఘన నివాళులు అర్పించారు.



# స్వర్గీయ గుండ. అప్పల సూర్యనారాయణ కుటుంబానికి పరామర్శ

## అంగన్వాడీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి మంత్రి గుమ్మడి సంధ్యారాణి







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జనవరి 19 :**ఇటీవల స్వర్గస్తులైన సీనియర్ నాయకులు, మాజీ మంత్రి శ్రీ గుండ. అప్పల సూర్యనారాయణ కుటుంబ సభ్యులను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారిత శాఖ కార్యాలయంలో మంత్రి అంగన్వాడీ వ్యవస్థపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ సిబ్బంది, సీడీపీఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను అంగన్వాడీలకు పంపుతున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ప్రతి అంగన్వాడీ టీచర్‌పై ఉందని స్పష్టం చేశారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలోనూ, విద్యాబోధనలోనూ మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందడుగు వేసిందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 55,706 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ.11,500 వేతనం చెల్లిస్తున్నట్లు తెలిపారు. వేతనాలు పెంచిన కారణంగా కొన్ని సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, నెలకు రూ.10 వేల ఆదాయం దాటితే పథకాలు వర్తించని అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు.

పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన 5,000 మందిని అంగన్వాడీ టీచర్లుగా నియమించామని మంత్రి వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్లు, పాలు, పౌష్టికాహారంలో నాణ్యత లోపాలు ఉంటే సంబంధిత కాంట్రాక్టర్లను రద్దు చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎలక్ట్రికల్ గ్యాస్ స్టౌవ్‌లు సరఫరా చేసినట్లు తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ, మట్టి ఖర్చులు వంటి సదుపాయాలు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. గిరిజన హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నామని, గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణంలో ఉత్తరాంధ్ర ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. డోలుమోత సహాయంతో వెళ్లే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ అన్నదొరై, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారి ఐ. విమల, సీడీపీఓలు, సూపర్వైజర్లు, శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశ వీధిలో విహరిద్దాం..!








## డచ్ బంగ్లా వద్ద హెలికాప్టర్ రైడ్ ప్రారంభం

## నేటి నుంచి ఆర్ట్స్ కళాశాలలో హాట్ ఎయిర్ బెలూన్ సందడి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జనవరి 19 :**రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఆకాశ విహారాన్ని ఆస్వాదించాలనుకునే వారి కోసం హెలికాప్టర్ రైడ్‌తో పాటు హాట్ ఎయిర్ బెలూన్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు.

సోమవారం ఉదయం నగరంలోని డచ్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్‌ను కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైలట్‌కు పూలమాల వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 వరకు హెలికాప్టర్ రైడ్

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు హెలికాప్టర్ రైడ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒక్కొక్కరికి రూ. 2,200గా టికెట్ ధర నిర్ణయించామని, ఆఫ్‌లైన్ టికెట్ల ద్వారా ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. సందర్శకుల సౌకర్యార్థం డచ్ బంగ్లా వద్ద ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఆర్ట్స్ కళాశాలలో హాట్ ఎయిర్ బెలూన్

జిల్లాలో తొలిసారిగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో హాట్ ఎయిర్ బెలూన్ సదుపాయాన్ని మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌కు రూ. 1,000గా టికెట్ ధర నిర్ణయించినట్లు వెల్లడించారు.

అరగంటలోనే అరసవల్లి సూర్య దర్శనం

రథసప్తమి పర్వదినాన అరసవల్లి సూర్యనారాయణ స్వామిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. గతంలో 45 నిమిషాలు పట్టే దర్శన సమయాన్ని ఈసారి 30 నిమిషాలకే తగ్గించేలా ఆరు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత దర్శనంతో పాటు రూ.100, రూ.300, రూ.500 టికెట్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.

సుమారు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, పటిష్టమైన బందోబస్తు, సీసీ కెమెరాలు, టెలివిజన్ సెట్లతో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక లైన్లు ఉన్నప్పటికీ, సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నేరుగా దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేశామన్నారు.

శోభాయాత్రలు, డ్రోన్ షోలు ప్రత్యేక ఆకర్షణ

ఈ నెల 23వ తేదీ నుంచి శోభాయాత్రలు, లేజర్ షో, డ్రోన్ షో, బాణాసంచా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని కలెక్టర్ వివరించారు. ముగింపు రోజున థమన్ సంగీత విభావరి ప్రేక్షకులను అలరిస్తుందని చెప్పారు. అప్పటి వరకు ప్రతిరోజూ ఆర్ట్స్ కళాశాల, కె.ఆర్. స్టేడియంలలో ఫుడ్ ఫెస్టివల్, డ్వాక్రా బజారు, ఎగ్జిబిషన్ స్టాళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.

# రైతు బజార్ రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ తప్పనిసరి

**రైతు బజార్ పనితీరు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన:ఐ ఎస్ ఓ శివయ్య**

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 19.**నగరంలోని ఎంవీపీ కాలనీ రైతు బజార్ను సోమవారం ఐఎస్ఓ శివయ్య సందర్శించి,పరిశీలించారు. ఈ పర్యటనలో రైతు బజార్ పరిసరాలను,ఆర్వో వాటర్ ప్లాంట్,టాయిలెట్స్ మెంటైనేన్స్ ను పరిశీలించిన ఆయన సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.రైతు బజార్ కార్యాలయంలో ఉన్న రికార్డులను తనిఖీ చేసారు. రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని,రైతులను, వినియోగ దారులను కోరారు. రైతులు,డ్వాక్రా సంఘాల సభ్యులతోను ఆయన మాట్లాడి రైతు బజార్ సమస్యలు సూచనలను రైతులను అడిగి ఆయన తెలుసుకున్నారు. రైతులందరికీ ముందు చూపుతో హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు



సహాయకుడు కనక రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జనవరి 19 :**కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు నాణ్యమైన, సకాలంలో పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత బాధ్యతతో పాటు శ్రద్ధ తీసుకొని నిర్ణీత గడువులోగా సరైన పరిష్కారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజల్లో సంతృప్తి కలిగేలా అధికారులు వ్యవహరించాలని సూచించారు.

డిపార్ట్మెంట్ వారీగా చర్యలపై ఆరా

పీజీఆర్ఎస్‌లో ఒక్కో శాఖకు వచ్చిన వినతులు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా జీవీఎంసీ పరిధిలోని సాధారణ అంశాలు, టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చిన వినతులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి తక్షణ చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

అలాగే ఆయా ఆర్డీవో, తహశీల్దార్ పరిధిలో వచ్చిన వినతులపై తీసుకున్న చర్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాల వారీగా ప్రీ ఆడిట్ ఫీడ్‌బ్యాక్ నివేదికలపై విశ్లేషణ చేసి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలి

ప్రజలతో నేరుగా మాట్లాడి సానుకూలంగా స్పందించాలని, బిహేవియరల్ ల్యాప్సెస్ లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై రీ–ఓపెన్ జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రీ–ఓపెన్ అవుతున్న వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

అలసత్వానికి కఠిన చర్యలు

వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే అధికారులకు రెండు పర్యాయాలు మెమోలు జారీ చేయాలని, మూడోసారి కూడా తప్పు చేస్తే ఛార్జ్ మెమో ఇవ్వాలని నోడల్ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆర్డీవోలు, తహశీల్దార్లు, జోనల్ కమిషనర్లు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు.

ఆక్రమణల అంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, పీజీఆర్ఎస్ వినతులపై నిరంతర పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో నిబంధనలకు విరుద్ధంగా పరిష్కారాలు ఇవ్వడం వల్ల ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతోందని హెచ్చరించారు.

ప్రజాసేవే లక్ష్యం

అధికారుల పనితీరు మరింత మెరుగుపడి ఉత్తమ ఫలితాలు సాధించేలా పని చేయాలని, ప్రజలతో సఖ్యతగా మాట్లాడాలని, ఎవరూ అమర్యాదగా వ్యవహరించకూడదని కలెక్టర్ సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, హౌసింగ్ పీడీ సత్తిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అదేవిధంగా కలెక్టరేట్ వీసీ హాలులో ప్రత్యేకంగా నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో ఆర్డీవోలు, తహశీల్దార్లు వినతులు స్వీకరించారు.




# ఈ నెల 19 నుంచి 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్
- ఉచిత పశు ఆరోగ్య శిబిరాల గోడ, కర పత్రాల ఆవిష్కరణ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జనవరి 19 :**జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన గోడ పత్రాలు, కర పత్రాలను ఆమె ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాడి రంగం అభివృద్ధి చెందాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని అన్నారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితే ఉత్పాదకత పెరిగి, రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తోందన్నారు.

జిల్లాలో 487 ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

జిల్లాలో పశు పోషకుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా 487 ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాల ద్వారా పశు పోషకులకు నాణ్యమైన వైద్య సేవలు, వ్యాధి నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు పూర్తిగా ఉచితంగా అందిస్తారన్నారు.

పశువులకు వైద్య సేవలు, టీకాలు, పరీక్షలు

ఈ శిబిరాల్లో గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, వివిధ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే శాస్త్రీయ పశు పోషణ, పశు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

కోళ్లకు ఉచిత టీకాలు  అవగాహన సదస్సులు

జిల్లాలో కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందించడంతో పాటు, పౌల్ట్రీ రైతులకు అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిష్ణాతులైన పశువైద్యులచే శాస్త్రీయ పశు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

శాస్త్రీయ పశు యాజమాన్యంతో లాభసాటి వ్యవసాయం

శాస్త్రీయ పశు యాజమాన్యం, పరిశుభ్రత పాటించడం ద్వారా పరిశుభ్రమైన పశు ఉత్పత్తులు లభిస్తాయని, పశుగ్రాసాల వృధా తగ్గుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని కలెక్టర్ వివరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ లాభసాటి పశుపోషణ సాధ్యమవుతుందన్నారు.

ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్, మరిన్ని వివరాల కోసం సమీపంలోని పశు వైద్యశాలలు లేదా రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

జిల్లాలో పశు సంపద వివరాలు

అనకాపల్లి జిల్లాలో

1,87,579 ఆవులు,

2,03,524 గేదెలు,

1,80,424 గొర్రెలు,

1,99,479 మేకలు,

48,36,493 కోళ్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మోహన్ రావు, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లోకుల రమేష్ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం






## 125 పశువులకు టీకాలు  బీమా సౌకర్యంపై అవగాహన

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 19:**ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జనవరి 19 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా రింతాడ మండలంలో మెగా పశువైద్య శిబిరాల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు.మండల వ్యాప్తంగా 3 ప్రత్యేక వైద్య బృందాలతో మొత్తం 13 మెగా పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం (19-01-2026) రింతాడ పంచాయతీ ముల్లమెట్ట గ్రామంలో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 125 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు, 128 కోళ్లకు రాణికెట్ వ్యాధి టీకాలు, 183 మేకలకు గోట్ పాక్స్, 90 గొర్రెలకు షీప్ పాక్స్ వ్యాధి నివారణ ముందస్తు టీకాలు వేశారు.అదేవిధంగా అన్ని పశువులకు పాముల మందును పంపిణీ చేశారు.అలాగే పశు బీమా పథకం కింద 10 పశువులకు రూ.30,000 విలువైన బీమాను కేవలం రూ.298 (15 శాతం రైతు వాటా, 85 శాతం ప్రభుత్వ సబ్సిడీ)తో మూడు సంవత్సరాల కాలానికి కల్పించారు. మేకలు, గొర్రెలకు ఒక్కొక్కటికి కేవలం రూ.27 చెల్లించి రూ.2,000 విలువైన ఒక సంవత్సరం బీమాను 15 మేకలు, గొర్రెలకు అందజేశారు. పూర్తిగా 100 శాతం సబ్సిడీతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పశుగ్రహశాలలను రైతులు నిర్మించుకోవచ్చని పశువైద్యాధికారి లోకుల రమేష్ తెలిపారు. రైతులందరూ ఈ పశు ఆరోగ్య శిబిరాలు, బీమా సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్,పేసా కార్యదర్శి, జనసేన నాయకులు గబులంగి గణేష్ పాల్గొన్నారు. పశువైద్య సిబ్బంది జెవిఒ రజని, ఏహెచ్‌ఏలు శశికాంత్, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు



## సమన్వయంతో వ్యవహరించాలి  జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్  జనవరి 19 :**గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఈ నెల 26న పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సంప్రదాయం ప్రకారం వేడుకల నిర్వహణ

జనవరి 26న జరగనున్న వేడుకలను సంప్రదాయబద్ధంగా, గౌరవప్రదంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వీఐపీ, వీవీఐపీలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలను ఆహ్వానించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

అభివృద్ధిసంక్షేమ పథకాల ప్రతిబింబం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించేలా శకటాలను తీర్చిదిద్దాలని, శాఖల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు అవగాహన కల్పించేలా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు.

మైదానం, సీటింగ్, గ్యాలరీల ఏర్పాట్లు

పోలీస్ పరేడ్ మైదానాన్ని సక్రమంగా సిద్ధం చేసి, ఆకర్షణీయంగా అలంకరించాలని చెప్పారు. వీఐపీ, వీవీఐపీల కూర్చునేందుకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు, సాధారణ పౌరులు వేడుకలను సౌకర్యవంతంగా వీక్షించేందుకు గ్యాలరీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

శానిటేషన్, తాగునీరు ఏర్పాట్లు

జీవీఎంసీ ఆధ్వర్యంలో వేడుకల ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహణ, తాగునీటి సరఫరా పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, గీతాలాపన, బహుమతుల ప్రదానం, ప్రగతి నివేదిక సమర్పణ వంటి అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

శాఖల వారీగా నివేదికలు సమర్పించాలి

ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన పనులు, అమలు చేసిన పథకాలు, సాధించిన ప్రగతి అంశాలపై శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అన్ని శాఖల సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జనవరి 19 :**జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల ఏర్పాట్లు ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో అప్రమత్తతతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం

ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖకు సూచించారు.

ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్

ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను నియమించాలని, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు అదనపు బస్సులు, శానిటేషన్ చర్యలు

విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునే విధంగా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అన్ని కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు పరిశుభ్రత చర్యలు చేపట్టాలని తెలిపారు. ముందుగా ఆయా పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి అవసరమైన అన్ని వసతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు.

85 కేంద్రాల్లో థియరీ, 138 కేంద్రాల్లో ప్రాక్టికల్స్

ఈ నెలాఖరు నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 81,001 మంది విద్యార్థులు హాజరవుతున్నారని కలెక్టర్ వెల్లడించారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 40,165 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 40,836 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో 85 కేంద్రాల్లో థియరీ పరీక్షలు, 138 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు.

పరీక్షల షెడ్యూల్ వివరాలు

ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం

ఒకేషనల్ గ్రూపుల ప్రాక్టికల్స్ : జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు

సాధారణ గ్రూపుల ప్రాక్టికల్స్ : ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు

థియరీ పరీక్షలు : ఫిబ్రవరి 23 నుంచి మార్చి 23 వరకు

థియరీ పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 21న ఉదయం 10.00 నుంచి 1.00 వరకు

ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10.00 నుంచి 1.00 గంటల వరకు జరుగుతాయని చెప్పారు.

ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు.

విభాగాల అధికారులు హాజరు

ఈ సమావేశంలో ఆర్ఐవో మురళీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఎస్ఎస్ఏ పీవో చంద్రశేఖర్, డీవీఈవో, అలాగే వైద్యారోగ్యం, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్సతో కణితిని తొలగించిన వైద్యులు.




**అరకులోయ పెన్ పవర్ 19:**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరెండెంట్ డాక్టర్ రాము ఆధ్వర్యంలో అండాశయ కణితి శస్త్రచికిత్స సోమవారం విజయవంతంగా కణితి శస్త్రచికిత్స నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి.రోగి పేరు వంతల లొచ్చు (40 ఏళ్ల మహిళ)ముర్రిగూడ గ్రామం అరకులోయ మండలం మహిళగా వైద్యులు తెలిపారు.ఆమెకు 2 సంవత్సరాల నుండి పొత్తికడుపులో నొప్పి వాపుతో బాధపడుతుండేదని అరకులోయ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ డాక్టర్ లగుడు రాము అధ్యక్షతన 19జనవరి 2026 తేదీన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారనీ ఆయన ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. 9.5 కిలోలు పెద్ద 35.30 సెంటీమీటర్ అండాశయ కణితి తొలగించామని వారు తెలిపారు.గత 2 సంవత్సరంలో అరకులోయ ఏరియా ఆసుపత్రిలో కేజీహెచ్ ఆసుపత్రిలో సూచించకుండా ఇటువంటి పెద్ద శస్త్రచికిత్స చేయడం ఇది మూడవ సారనీ ఆయన ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మత్తు వైద్యులు డా. అప్పారావు, డాక్టర్ గీత. స్టాఫ్ నర్స్ రాజకుమారి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ అత్యవసర సమావేశం.



**అరకులోయ పెన్ పవర్ 19:**వైసిపి పార్టీ అధినేత ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అరకులోయ శాసన సభ్యుడు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో నేడు అనగా 20 జనవరి 26 మంగళవారం రోజున ఉదయం 10:00 గంటల సమయంలో అరకు మండల కేంద్ర పరిధిలో అరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసీపీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించడం జరగనుందనీ వారు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పార్టీ అనుబంధ విభాగాల పదవులు,వ్యవసాయ,యువజన విభాగం,కంప్యూటర్ ఆపరేటర్స్ పదవులు నియమించడం జరగనుందనీ, ఆసక్తి ఉన్న వైసిపి పార్టీ మండల శ్రేణులు సమావేశంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. అరకు మండలానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు,జడ్పీటీసీ సభ్యులు,ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు,వార్డు సభ్యులు,జిల్లా,మండల గ్రామ పంచాయతీ నాయకులు,కార్యకర్తలు,తప్పనిసరిగా పాల్గొనాలనీ వారు ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పాడేరులో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు పర్యటన -- జనసేన నేతల మర్యాదపూర్వక భేటీ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి19:**జిల్లా సహకార కార్పొరేషన్ బ్యాంక్ చైర్మన్ కోన తాతారావు పాడేరులో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్, గూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా అయన పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీతో పాటు కూటమి విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్, జనపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్తిస్తారని ఆయన తెలిపారు.అలాగే ఈ సందర్భంగా జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ, ప్రతి మండల సహకార సంఘ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు అందించడంలో జిల్లా చైర్మన్?గా అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే బ్యాంకులో ఖాతా తెరిచిన ప్రతి రైతుకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు







### వేమన చిత్రపటానికి పూలమాలలు వేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ । జనవరి 19 :**తెలుగు భాషా తత్వవేత్త, ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. సోమవారం వేమన జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

మూఢనమ్మకాలపై పోరాటం చేసిన మహనీయుడు కలెక్టర్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను తన పద్యాల ద్వారా ఖండిస్తూ, సమానత్వం, నైతికత, మానవ విలువలను ప్రజల్లో నాటిన మహనీయుడు యోగి వేమన అని కొనియాడారు. వేమన బోధనలు కాలాతీతమైనవని, నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.

సత్యం, ధర్మమే వేమన బోధనల సారాంశం

సత్యం, ధర్మం, ఆచరణాత్మక జీవన విధానమే వేమన బోధనల సారమని కలెక్టర్ వివరించారు. యువత యోగి వేమన సందేశాలను ఆదర్శంగా తీసుకొని, ఆయన సూచించిన జీవన విధానాన్ని ఆచరించాలని సూచించారు.

అధికారుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, సీపీవో శ్రీనివాసరావు, పర్యాటక శాఖ అధికారిణి మాధవి, సెట్విస్ సీఈవో రమ్య, ప్రత్యేక ఉపకలెక్టర్ శేషశైలజ, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొని యోగి వేమనకు ఘన నివాళులు అర్పించారు.




## డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో యూనిట్ క్యాపిటల్ ఓవర్‌హాల్



### రూ.30 లక్షలతో పనులు చేపట్టిన ఏపీ జెన్‌కో

**గూడెం కొత్త వీధి/డొంకరాయి,పెన్ పవర్,జనవరి19:**సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో ఉన్న 25 మెగావాట్ల సామర్థ్యం గల యూనిట్‌కు ఏపీ జెన్‌కో అధికారులు క్యాపిటల్ ఓవర్‌హాల్ పనులు చేపట్టారు. తరచూ మరమ్మతులకు గురవుతున్న ఈ యూనిట్ పనితీరు మెరుగుపర్చేందుకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో ఓవర్‌హాల్‌కు ప్రతిపాదనలు పంపగా, విజయవాడలోని ఏపీ జెన్‌కో హెడ్‌క్వార్టర్స్ (విద్యుత్ సౌధా) నుంచి అనుమతులు లభించాయి.ఈ మేరకు టెండర్లు పిలవగా, శ్రీ అభిరామి ఇంజినీరింగ్ కంపెనీ పనులు దక్కించుకుంది. ప్రస్తుతం సంస్థ డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో యూనిట్ క్యాపిటల్ ఓవర్‌హాల్ పనులను చురుగ్గా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా యూనిట్‌లోని రోటార్‌ను బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు. అలాగే యూనిట్ రన్నర్‌లో లీకేజీలు ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం యూనిట్‌కు సంబంధించిన భాగాలను విడదీసే ప్రక్రియ కొనసాగుతోందని, అన్ని పార్టులను పూర్తిగా బయటకు తీసిన అనంతరం వాటి పరిస్థితి, లోపాలను పరిశీలించి ఓవర్‌హాల్ పనులకు ఎంత సమయం పడుతుందో స్పష్టత వస్తుందని డొంకరాయి డీఈ బాస్కరరావు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.41,000రూ.. చెక్ ను షేక్ రెహామా అందజేత




**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 19 :**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజవర్గ శాసనసభ్యుడు , ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గాజువాక ప్రాంతానికి చెందిన మైనార్టీ వర్గానికి చెందిన మహిళ షేక్ రహిమ తీవ్ర అనారోగ్యంతో మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1,40,000రూపాయల చెక్కును గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు . జ గాజువాక టిడిపి నాయకుడు పిన్నింటి భాస్కరరావు, గొరూసు .గురునాథరెడ్డి, కొరికిన చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి




- డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెంట్ తప్పనిసరి.
- ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఎస్సై పి నాని.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 19.**రహదారి భద్రతపై వాహనదారులు అవగాహన తప్పనిసరి కలిగి ఉండాలని ముంచంగిపుట్టు ఎస్సై పి నాని అన్నారు. మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద సోమవారం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జి.మాడుగుల సీఐ శ్రీనివాస్ సూచనలతో మండలంలో గల వివిధ గ్రామాల యువతకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలనీ, రోడ్డు ప్రమాదాలు నివారించాలని సూచించారు. వాహన తనిఖీలో వాహన యజమానుల వద్ద రికార్డులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్స్ ధరించి వాహనలు నడపాలని ఆయన అన్నారు. ఈ మధ్య కాలంలో ద్విచక్ర వాహనల ప్రమాదాల కారణంగా అనేక మందికి తీవ్ర గాయాలు, కొన్ని మరణాలు సంభవించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రహదారి భద్రతలను పాటించాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపాలని మన వల్ల ఇతరులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలనీ యువతకు సూచించారు. ఈ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన, హెల్మెట్ లేకుండా ప్రయాణించిన చలనాలు విధించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలనీ, అతి వేగం, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడమే ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశమని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ఏపీఎస్పీ, సిఆర్పిఎఫ్ బెటాలియన్ యువత తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాల గోడపత్రికను ప్రారంభించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 19 పెన్ పవర్.**ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు గోడపత్రికలను ప్రారంభించిన ప్రభుత్వ విప్.గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం నాడు ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు గోడపత్రికలను ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈనెల 19 తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతుల కోసం ఈ కూటమి ప్రభుత్వం మీ గ్రామాల్లో చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగా పశువులకు ఉచితంగా పశువైద్య చికిత్సలు,గర్భకోశ వ్యాధులకు చికిత్స,వ్యాధి నిరోధక టీకాలు,నట్టల నివారణ మందులు పంపిణీ,పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు,శాస్త్రీయ యాజమాన్యాల అవగాహనపై సదస్సులు,లింగ నిర్ధారణ వీర్య నాలికల పంపిణీ మరియు పశు బీమా పథకము ఇలాంటి ఉచిత వైద్య సేవలను పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మి పురం మరియు కురుపాం పశు వైద్యులు పి.లక్ష్మణరావు,కె.శైలజ మరియు పశుసంరక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ




**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 19**

భారత దేశ గణతంత్ర దినోత్సవం 26వ తేదీన యువత మత్తు పదార్థాల వినియోగంకి వ్యతిరేకంగా తలపెట్టిన గాజువాక కూడలి నుండి జింక్ గేట్ వరుకు 2కే రన్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు .

నేటితరం యువత మత్తుకి బానిస కాకుండా అవగాహన ర్యాలీకి జాగరపు శ్రీను పిలుపినిచ్చారు.

గణతంత్ర దినోత్సవం రోజున మహాత్మ మదర్ థెరీసా టస్ట్ అధ్యక్షుడు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరంతో పాటు, పేదలకి ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పేద ప్రజలకి ఉచిత కంటి, దంత, చెవి, ఉచిత క్యాన్సర్ పరీక్షలు, గుండెకి సంబందించినఈ సి జి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు జాగరపు శ్రీను తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహాత్మ మదర్ తెరిసా చారిటబుల్ ట్రక్ ఈ కార్యక్రమంలో మహాత్మ మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ జగరపు శ్రీను మొలగాలపల్లి వంశీ గంధం సాయి బొడ్డేపల్లి సంతోష్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో బందీగా ఉన్న 9 మంది మత్స్యకారులకు విముక్తి





- మూడు నెలల ప్రయత్నాల ఫలితం.. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు,
- మత్స్యకార సంఘాల కృషితో విడుదలకు మార్గం

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం । జనవరి 19 :** బంగ్లాదేశ్‌లో గత మూడు నెలలుగా బందీగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తొమ్మిది మంది మత్స్యకారులకు విముక్తి లభించనుంది. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో ఇంజిన్ చెడిపోవడంతో బోటు దారి తప్పి బంగ్లాదేశ్ సముద్ర సరిహద్దుల్లోకి కొట్టుకుపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.

గత ఏడాది ఎంఎం735 నంబర్ గల మెకనైజ్డ్ బోటు సముద్రంలో చేపల వేట చేస్తున్న సమయంలో ఇంజిన్ విఫలమై సముద్రపు అలల ప్రభావంతో బంగ్లాదేశ్ సరిహద్దుల్లోకి వెళ్లింది. దీనితో బంగ్లాదేశ్ కోస్ట్ గార్డులు బోటులో ఉన్న తొమ్మిది మంది కలాసీలను అదుపులోకి తీసుకొని జైలుకు తరలించారు.

మూడు నెలల నిరంతర కృషి

వారిని విడుదల చేయించేందుకు గత మూడు నెలలుగా ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ నిరంతరంగా కృషి చేసింది. ఈ ప్రక్రియలో న్యాయపరమైన అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు అడ్వకేట్ బెనర్జీ సహకారాన్ని సంఘం పొందింది.

ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల చొరవ

మత్స్యకారుల విడుదలకు మార్గం సుగమం కావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్, కింజరాపు అప్పలనాయుడు, శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, లోకం మాధవి, అలాగే దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ చేసిన కృషి ఎంతో కీలకమైందని రాష్ట్ర మరపడవల సంఘం పేర్కొంది.

స్వాగతానికి ఏర్పాట్లు

విముక్తులవుతున్న తొమ్మిది మంది కలాసీలను బంగ్లాదేశ్ నుంచి స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ చేస్తోంది. మత్స్యకారులకు స్వదేశంలో ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.

కుటుంబాలకు అండగా నిలిచిన సంఘం

గత మూడు నెలల కాలంలో బందీలుగా ఉన్న మత్స్యకారుల కుటుంబాల జీవన భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా నిలవడంలో సంఘం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర మరపడవల సంఘం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది.

బోటు డ్రైవర్ భార్య కొండమ్మను పరామర్శించి వివరాలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర మరపడవల సంఘం గౌరవాధ్యక్షుడు పి.సి. అప్పారావు, అధ్యక్షుడు ఎం. లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు పరశురాముడు, కార్యదర్శి మున్నం బాలాజీ, జనసేన నాయకుడు గరికిన రవి, బోటు యజమాని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గొందిపాలెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి

- అధికారులకు మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ విజ్ఞప్తి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 19:**గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయితీ పరిధిలోని గొందిపాలెం గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్ అధికారులను కోరారు. సోమవారం గొందిపాలెం గ్రామస్తులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రుష్యాగుడా సెంటర్ నుంచి గొందిపాలెం గ్రామం వరకు సరైన రహదారి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మార్గంలో సీసీ రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే గొందిపాలెం గ్రామంలో సుమారు 35 మంది చిన్నారులు ఉండగా, అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో విద్యా, పోషణ పరమైన సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం కూడా లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి గొందిపాలెం గ్రామ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ముక్కలి మహేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గొల్ల పదునో, గ్రామస్తులు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి





- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- ప్రజా ఫిర్యాదుల వేదికలో 123 అర్జీల స్వీకరణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం । జనవరి 19 :**ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను కేవలం పరిష్కరించినట్లు చూపడమే కాకుండా, నాణ్యమైన విధంగా సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన మొత్తం 123 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు.

శాఖల వారీగా అర్జీలు

ఈ వేదికలో

సామాజిక పేదరిక నిర్మూలన సంస్థకు 13,
రెవెన్యూ శాఖకు 57,
పంచాయతీరాజ్ శాఖకు 8,
రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు 13,
పట్టణ పరిపాలన శాఖకు 18,
విద్యుత్ పంపిణీ సంస్థకు 4,
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి 4,
భూసర్వే, భూహక్కుల విభాగానికి 4,
గ్రామీణ తాగునీటి సరఫరా శాఖకు 2,
గ్రామీణాభివృద్ధి శాఖకు 2,

అలాగే రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, వైద్య విద్య, ఆర్టీసీ, జల వనరులు, భూగర్భ జలాలు, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు, పశుసంవర్ధక, వ్యవసాయం, మత్స్య శాఖలకు సంబంధించి ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించారు.

అధికారుల పాల్గొనడం

అర్జీల స్వీకరణ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, ఉప కలెక్టర్ పద్మావతి, ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణమూర్తి, కె. సాయి ప్రత్యూషతో పాటు జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సున్నితంగా పరిశీలించి, సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.



# నాతవరంలో ఘనంగా కుంతీదేవి (గొంతాలమ్మ )జాతర...



**నాతవరం పెన్ పవర్ (జనవరి 19):** మండల కేంద్రమైన నాతవరంలో మూడేళ్లు కు ఒకసారి జరిగే కుంతీదేవి జాతర కనుల పండగగా జరిగింది.ముందుగా వనములో నిద్రలో ఉన్న పైడిరాజును ఊరేగింపుగా భక్తులు కుంతీదేవి వనములో ఉన్న కుంతీదేవి విగ్రహం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం కుంతీదేవి పైడిరాజు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా డప్పులు,బాణాసంచా,కోలాటాలతో ఊరేగింపుగా పురవీధుల్లో ఊరేగించారు.కుంతిదేవి అమ్మవారు నాతవరం గ్రామాన్ని కాపాడుతుందని తమ విశ్వాసమని భక్తులు తెలిపారు.అలాగే ఈ జాతరలో తీన్మార్,మహిళల కోలాటం తో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరు మార్పుపై నిరసన

- ఉపాధి హామీ కూలిచట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్.
- సిపిఐఎం నేత, సీఐటీయూ మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 19.**సిపిఐఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై తీవ్ర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని వనగుమ్మ పంచాయతీ, అసరాడ మూడు రోడ్ల కూడలి వద్ద సిపిఐఎం నేత , సీఐటీయూ మండల కార్యదర్శి కె శంకర్రావు ఆధ్వరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు మార్చడం సరికాదని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం శంకర్రావు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని విరుద్ధంగా తీసుకొచ్చిన నూతన ఉపాధిహామీ వి బి జి రాంజీ పేరును వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఉపాధి హామీకూలి చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి18 నుండి 21 తేదీ వరకు సిపిఐఎం పార్టీ ఇంటింటికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని హక్కు కాపాడుకోవాలని ఇంటింటికి ఉపాధి హామీ పనిహక్కుపై అందరికీ తెలియజేయాలని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పేదవాడికి ఉపాధి హామీ పని హక్కు కల్పించి, పేద ప్రజలను రోజు కూలి వేతనం పెంచలన్నారు. వేతనాలు పెంచకుండా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయటం కోసం ఈ కొత్త చట్టం తీసుకువచ్చిందనీ, కేంద్ర ప్రభుత్వం నుండి 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నుండి 40 శాతం ఇది కార్పొరేట్లకు లాభం తప్ప, పేద ప్రజలకు లాభం లేదన్నారు. వి బి జి రాంజీ పేరుని ప్రతి ఉపాధి హామీ కూలిదారుడు వ్యతిరేకించాలని, రోజువారి వేతనం 600 రూపాయలు పెంచాలనీ, పని ప్రదేశంలో ఆన్లైన్ ఫేషియల్, రోజు రెండు సార్లు ఫోటోలు వంటి విధానాలు తక్షణమే రద్దు చేయాలన్నారు. పాత పద్ధతిలోనే పని కల్పించాలని లేనియెడల అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీస్ లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ సభ్యులు కే గోపాల్ రావు, బి సోనియా, కె రాధాకృష్ణ, కె సుకుదేవ్, కే గాసి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశాలివ్వండి

- జిల్లా కలెక్టర్‌కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 19) :**ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక విశాఖ ఉత్సవ్ సంబరాల్లో స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కు ఒక లేఖ రాశారు. విశాఖ ఉత్సవ్ జరగనుండటం పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేస్తూ, గతంలో జరిగిన ఉత్సవాల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం వారికి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. నిన్న ఆదివారం స్థానిక కళాకారులు తనను కలిసి, ఉత్సవాల్లో తమ కళను ప్రదర్శించేందుకు అవకాశం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. వేలాది కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని, వారి కోరిక సమంజసమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ప్రధాన వేదిక వద్ద వీలుకాకపోయినా, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఇతర వేదికల వద్దనైనా స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. కళాకారులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి, గతంలో మాదిరిగానే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

# అధ్వానంగా 11 వ వార్డు ముస్తఫా కాలనీ రోడ్డు





- శిథిలవస్తలో బి టి రోడ్డు - అభివృద్ధికి ఆమడ దూరం

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 19:** జీవీఎంసీ తూర్పు జోన్ పరిధి 11 వ వార్డు ముస్తఫా కాలనీ మసీదు బి టి రోడ్డు పూర్తిగా పాడైపోయింది. గుంతలు రాళ్లు తేరిన రోడ్లు ఈ రహదారి

ప్రయాణం నరకదారి

మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ రోడ్డు సమీప వార్డు ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు, ముఖ్యంగా ఇదే ప్రాంతంలో జీవీఎంసీ ఎఫ్ ఆర్ యు హాస్పిటల్, శివాలయం,మసీదుచర్చి ఆధ్యాత్మిక ప్రార్ధన మందిరాలు,పలు విద్యాసంస్థలు,స్మశాన వాటిక సచివాలయాలకు ప్రధాన రహదారి కావడం,ఏళ్ల తరబడి ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో శిధిలావస్థకు చేరింది.ప్రజా ప్రతినిధులు ప్రధానంగా మాజీ మేయర్ వార్డు కావడం సమీప ప్రాంతాల రోడ్లు అభివృద్ధి చెందినా ముస్తఫా కాలనీ రోడ్డు అభివృద్ధి చేయకపోవడంతో ప్రజా ప్రతినిధుల తీరును ప్రజలు తప్పుపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ప్రయాణం అంటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాస్పిటల్ కి వెళ్లే పేషెంట్లు,పారిశ్యద్ధ కార్మికుల వాహనాలకు పలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు వెంటనే స్పందించి క్రొత్త రోడ్డువేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అనకాపల్లిలో ప్రజా ఫిర్యాదుల వేదిక 31 ఫిర్యాదుల స్వీకరణ



**సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు**

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 19** : అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ప్రజలకు మేలు చేకూర్చే దిశగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా ఫిర్యాదు దారులను కలుసుకుని వారి సమస్యలను శ్రద్ధగా విని మొత్తం 31 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూ తగాదాలకు సంబంధించినవే అధికంగా ఉండగా, మొత్తం 15 భూ వివాదాలపై ఫిర్యాదులు వచ్చాయి. కుటుంబ కలహాలకు సంబంధించిన ఒక ఫిర్యాదు, ఇతర విభాగాలకు చెందిన 15 ఫిర్యాదులు కూడా నమోదు అయ్యాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత పోలీసు అధికారులు మరియు విభాగాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని, ఫిర్యాదులపై 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే చేపట్టిన చర్యలపై పూర్తి నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.

ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను సానుభూతితో విని పరిష్కార మార్గాలను వివరించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని స్పష్టం చేశారు.

ఈ ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల నమోదు మరియు తదుపరి చర్యలపై సమన్వయం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ అందిస్తున్న ఈ వేదిక ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించేందుకు దోహదపడుతుందని పాల్గొన్న ఫిర్యాదు దారులు అభిప్రాయపడ్డారు.

## యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

- వేమన సందేశాలు యువతకు మార్గదర్శకం జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 19 :** ప్రజా కవి, మహానుభావుడు, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై యోగి వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యోగి వేమన తన పద్యాల ద్వారా సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలు, అవినీతి, అసమానతలను తీవ్రంగా ఖండిస్తూ మానవతా విలువలను బోధించారని పేర్కొన్నారు. అతి సరళమైన ప్రజా భాషలో లోతైన జీవిత సత్యాలను వెల్లడించిన గొప్ప దార్శనికుడు వేమన అని కొనియాడారు.

వేమన పద్యాలు కేవలం సాహిత్యానికే పరిమితం కాకుండా సమాజాన్ని మేల్కొలిపే శక్తిని కలిగి ఉన్నాయని, నిజాయితీ, సమానత్వం, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి విలువలను ఆయన రచనలు ప్రతిబింబిస్తాయని ఎస్పీ గారు తెలిపారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత వేమన బోధనలను ఆచరణలోకి తీసుకువస్తే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని అన్నారు. యోగి వేమన చూపిన మార్గంలో నడవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఆయన సందేశాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, రమేష్, ఎస్సైలు రమణయ్య, ప్రసాద్, సురేష్ బాబు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని యోగి వేమనకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం అంతా గౌరవప్రదంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

## వార్డు ప్రజా సమస్యలపై జివిఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 19** : గ్రేటర్ విశాఖ నగరంలోని జీవీఎంసీ 89వ వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో కాలువలు, రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఇటీవల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోవడం, రహదారులు అధ్వాన్నంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 89వ వార్డు సమస్యలపై జివిఎంసీ కమిషనర్ కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. కాలువల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను వినతి పత్రంలో వివరంగా పేర్కొన్నారు.

వినతి పత్రాన్ని స్వీకరించిన జివిఎంసీ కమిషనర్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, సాధ్యమైనంత త్వరలో 89వ వార్డు పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ స్పందనపై 89వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను గమనించి వెంటనే స్పందించిన జివిఎంసీ కమిషనర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇటువంటి సానుకూల చర్యలు మరింతగా కొనసాగాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పార్టీ బలోపేతానికి పిలుపునిచ్చిన శృతిదేవి.

- ఏఐసీసీ ఎలక్టెడ్ మెంబర్ వైరిచర్ల శృతి దేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు.



**గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జనవరి 19 పెన్ పవర్.**

కురుపాం నియోజకవర్గం లోగల స్థానిక ఏఐసిసి,ఎలక్టెడ్ మెంబర్ వైరిచర్ల శృతిదేవి స్వగృహం కురుపాం కోటలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సోమవారం నాడు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శృతిదేవి మాట్లాడుతూ.ఇందులో జిల్లాలోనూ,నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీని బలపరిచేందుకు తీసుకోవలసిన ప్రణాళిక బద్ధమైన చర్యలు,మరీ ముఖ్యంగా ఏఐసీసీ,ఏపి సిసి,అగ్రనేతలు మల్లికార్జునఖర్గే రాహుల్ గాంధీ మరియు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విబి – జిరామ్ జీ బిల్లు అమలుపై నిరసన కార్యక్రమాలను పెద్ద మొత్తంలో చేపట్టి గ్రామీణ ప్రాంతాలలో గల ఉపాధి హామీ పదకపు నష్టాన్ని విడమరచి వివరించడమే గాక,ఆసక్తి పరులైన వ్యక్తులను పార్టీలోనికి రాబట్టేలా కృషి చేయవలసిందిగా పార్టీ శ్రేణులకు ఆమె ఈ సందర్భంగా ఉద్బోధించారు.కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు సమక్షంలో గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన కూరాసింగి గ్రామ యువకులు మండంగి హరీష్,తోయక ప్రవీణ్ కుమార్,మండంగి సంతోష్ కుమార్ మరియు కద్రక చంటిబాబు( కారివలస ) కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ మేరకు ఏఐసీసీ ఎలక్టెడ్ మెంబర్ శృతిదేవి చేతుల మీదుగా పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కురుపాం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్,గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలక జయరాం మరియు పార్టీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి పాలక సంపత్ కుమార్,ముఖ్య కార్యకర్తలు బిడ్డిక శ్రీధర్,పత్తిక లక్ష్మణరావు మున్నగువారు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో కోడిపందాలపై పోలీసుల ఉక్కుపాదం





- రెండు వేర్వేరు దాడుల్లో 9 మంది అరెస్ట్
- నగదు, కోడిపుంజుల స్వాధీనం

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 19** :అనకాపల్లి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసులు నిఘా పెంచగా, మకవరపాలెం మరియు నర్సీపట్నం రూరల్ పరిధిలో నిర్వహించిన రెండు వేర్వేరు దాడుల్లో అక్రమంగా జరుగుతున్న కోడిపందాల శిబిరాలను ధ్వంసం చేసి, మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో నగదు, కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు.

వజ్రగడలో మెరుపు దాడి, మకవరపాలెం మండలం వజ్రగడ గ్రామంలో కోడిపందాలు అక్రమంగా నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మకవరపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై దామోదర్ నాయుడు తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పందెంలో పాల్గొన్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఘటనా స్థలం నుండి 13 కోడిపుంజులు, రూ.12,150 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నర్సీపట్నం రూరల్ పరిధిలోని తామరం గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై రాజారావు తమ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ ఘటనలో పందెమాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 02 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో జూదం, కోడిపందాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగ సీజన్ ముగిసినా ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు కొనసాగుతుండటంపై పోలీస్ శాఖ సీరియస్‌గా ఉందని స్పష్టం చేశారు.

అలాగే గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నా, అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించినా వెంటనే డయల్ 100 లేదా 112కు, లేక స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీసులు భరోసా ఇచ్చారు.

## లంబసింగి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం డి ఎం హెచ్ ఓ తనిఖీ





**చింతపల్లిపెన్ పవర్ జనవరి 19:-** చింతపల్లి మండలం లంబసింగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సోమవారం అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి ముందుగా అటెండెన్స్ ను మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది. పి.హెచ్.సికి వైద్యం కొరకు వచ్చిన రోగులకు సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించడం జరిగింది. గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది అందిస్తున్న వైద్య సేవల గూర్చి పి.హెచ్.సికి వచ్చిన రోగులకు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలో కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణిలను వారంరోజులముందుగా చింతపల్లిలో ఉన్న బర్త్ వెయిటింగ్ హోమ్ లకు తరలించి సుఖప్రసవాలు జరుగునట్టు చర్యలు తీసుకోవాలని వైధ్యాధికారికి ఆదేశించడం జరిగింది. ఇండ్లలో కాన్పులు జరిగినట్లయితే సంబందిత క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు పర్యవేక్షక సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగునని హెచ్చరించారు. పి.హెచ్.సి లో ఉన్న అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవం జరిగిన గర్భిణి స్త్రీలతో మాట్లాడారు తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి, పౌష్టికాహారం గూర్చి అవగాహన కలిపించారు. శీతాకాలంలో న్యుమోనియా వ్యాధి తీవ్రంగా వ్యాప్తిచెందే అవకాశం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉన్నందున గ్రామ స్థాయిలో అవగాహన కలిపించాలని ఆదేశించారు.

పి.హెచ్.సిలో ఉన్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ మెషిన్ ను పరిశీలించడం జరిగింది. వెంటనే ఇన్స్టలేషన్ జరిపించాలని తదుపరి చర్యలు తీసుకొని పరిధి గర్భినులకు రోగులకు ఉన్నత వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి ఆదేశించడం జరిగింది.

పి.హెచ్.సి పరిధిలో ఉన్న గ్రామాలు మరియు పాఠశాలల్లో జ్వరాలు మరియు ఇతర వ్యాధులు వ్యాప్తి చెందకుండా పి.హెచ్.సిల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది వైద్య శిభిరాలు నిర్వహించి చికిత్సలు అందించాలని ఆదేశించడం జరిగింది. గ్రామాలలో జ్వర లక్షణములు గల రోగుల నుండి రక్త పూతలను సేకరించాలని, మలేరియా కేసులు నమోదైన వెంటనే ఆర్.డి.టి మందులను అందించాలని, ఇతరులకు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పి.హెచ్.సిలో జరుగుచున్న రోగువారి సేవల రిపోర్టులను వెబ్ పోర్టల్ లో పరిశీలించడం జరిగింది. పి.హెచ్.సి పరిధిలో అందిస్తున్న రోజువారి వైద్య సేవలను వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఈ విషయమై క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షలు నిర్వహించాలని అన్నారు. అత్యవసర వైద్యం కొరకు పి.హెచ్.సి అంబులెన్స్, 108 అంబులెన్స్ బైక్ అంబులెన్స్ మరియు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన సదుపాయాన్ని అందుబాటులో ఉంచడం జరిగిందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పి.హెచ్.సిలలో విధులు నిర్వర్వహించే వైద్యాధికారులు మరియు అన్ని కేడర్ల వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఎఫ్.ఆర్.ఎస్ (ముఖ ఆధారిత అటెండెన్స్) ను విధిగా నమోదుచేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహారించినను, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిననూ శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగునని తెలియజేసారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పి.హెచ్.సి వైద్యాధికారి మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## 200 రోజుల ఉపాధి పని దినాలు కల్పించాలి- సిపిఎం పార్టీ డిమాండ్

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 19:-**కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంపై భారాన్ని రాష్ట్రాలపై మోపే ప్రయత్నం చేస్తోందని, పాత చట్టాన్ని కొనసాగించి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చింది. ఈ నెల 18 నుంచి 21 వరకు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో భాగంగా చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పినకొత్తూరు గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి సీపీఎం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, బీజేపీ హయాంలో ఉపాధి హామీ నిధులు తగ్గిస్తూ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా లక్షలాది మంది పేదలకు ఉపాధి



లభించిందని, కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు భరించాల్సి ఉండగా కేవలం 40 శాతం మాత్రమే ఇస్తామని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం రక్షణకు దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు, నాయకులతో పాటు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నంలో ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం

- పొల్యూషన్ సర్టిఫికెట్, హెల్మెట్ తప్పనిసరి
- ట్రాఫిక్ సిఐ సురేష్




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 19 :** స్థానిక గోపాలపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొల్యూషన్ సర్టిఫికెట్ లేని ఫోర్ వీలర్ వాహనాలకు, హెల్మెట్ ధరించని టూ వీలర్ వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయబోమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

ఈ నిర్ణయానికి గోపాలపట్నం పరిధిలోని అన్ని పెట్రోల్ బంక్ యాజమాన్యాలు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని గోపాలపట్నంతో పాటు నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

ట్రాఫిక్ సీఐ కె. సురేష్, ఎస్ఐ ఆర్. సూరిబాబు మాట్లాడుతూ, వాహనదారుల వ్యక్తిగత భద్రతతో పాటు ప్రజలందరి భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఫోర్ వీలర్ వాహనదారులు తమ వాహనాలకు పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పియుసి) సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా పొందాలని, అలాగే టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసులు విజ్ఞప్తి చేశారు. "ట్రాఫిక్ నియమాలను పాటించండి ప్రమాదాలను నివారించండి" అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్య నియంత్రణకు కూడా తోడ్పాటు లభిస్తుందని ట్రాఫిక్ పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తీముల బంధ,ఈదుల బంధ గ్రామాలలో వీధిలైట్ల ఏర్పాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని తీముల బంధ,ఈదుల బంధ గ్రామాలలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వీధి లైట్లను స్థానిక ఉపసర్పంచ్ మడపల సోమేశ్ కుమార్ పర్యవేక్షణలో సోమవారం ఏర్పాటు చేశారు. వీధిలైట్ల ఏర్పాటును స్థానిక పేసా ఉపాధ్యక్షుడు గెమ్మెల కోటి బాబు, సీనియర్ వైసీపీ నేత పాతున లక్ష్మణ్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని గ్రామాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. పంచాయితీ విద్యుత్తు లైన్మెన్ అర్జున్ దగ్గరుండి వీధి బలుపులు వేయడం జరిగింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com